ChimataMusic.com
Patha Patala Parnasala

# ఎల్లువొచ్చి గోదారమ్మా ఎల్లాకిల్లా పడ్డాదమ్మో

చిత్రం: దేవత (1982)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత:

---

పల్లవి:

ఎల్లువొచ్చి గోదారమ్మా ఎల్లాకిల్లా పడ్డాదమ్మో

ఎన్నెలొచ్చి రెల్లుపూలే ఎండీ గిన్నెలయ్యేనమ్మో

కొంగుదాటి అందాలన్నీ కోలాటాలే వేస్తుంటే

ఓరయ్యో.. రావయ్యో.. ఆగడాల పిల్లోడా నా సోగ్గాడా.. మీగడంతా నీదేలేరా బుల్లోడా

ChimataMusic.com

ఎల్లువొచ్చి గోదారమ్మా ఎల్లాకిల్లా పడ్డాదమ్మో

ఎన్నెలొచ్చి రెల్లుపూలే ఎండీ గిన్నెలయ్యేనమ్మో

Patha Patala Parnasala

కొంగుచాటు అందాలన్నీ పేరంటాలే చేస్తుంటే

ఓలమ్మో.. రావమ్మో.. ఆగమంటే రేగేనమ్మా సోగ్గాడు.. ఆగడాల పిల్లోడైనా నీవోడు

చరణం 1:

ఈ కళ్ళకున్న ఆకళ్ళలోనా అందాల విందమ్మ నువ్వు

వాటేసుకుంటే వందేళ్ళ పంట వద్దంటే నవ్వమ్మ నువ్వు

చెయ్యేస్తే చేమంతి బుగ్గా.. చెంగావి గన్నేరు మొగ్గ

చెయ్యేస్తే చేమంతి బుగ్గా.. చెంగావి గన్నేరు మొగ్గ

ఈడొచ్చి నీ చోటు ఈడుంది రమ్మంటే ఏడేసుకుంటావు గూడు

కౌగిళ్ళలో నన్ను కూడు.. ఆకళ్ళకుంటాది కూడు.. గుండెల్లో చోటుంది చూడు

ఎల్లువొచ్చి గోదారమ్మా ఎల్లాకిల్లా పడ్డాదమ్మో

ఎన్నెలొచ్చి రెల్లుపూలే ఎండి గిన్నెలయ్యేనమ్మో

కొంగుచాటు అందాలన్నీ పేరంటాలే చేస్తుంటే

ఓరయ్యో.. రావయ్యో.. ఆగడాల పిల్లోడా నా సోగ్గాడా.. మీగడంతా నీదేలేరా బుల్లోడా

ఆగమంటే రేగేనమ్మో సోగ్గాడు.. ఆగడాల పిల్లోడైనా నీవోడు

<u>చరణం 2:</u>

నీ కళ్ళు సోక నా తెల్లకోక అయ్యిందిలే గళ్ళకోక

నీ మాట విన్న నా జారు పైట పాడిందిలే గాలిపాట

కళ్ళల్లో ఉన్నాయి ముళ్ళూ.. నే కోరిన మూడుముళ్ళు

కళ్ళల్లో ఉన్నాయి ముళ్ళూ.. నే కోరిన మూడుముళ్ళు

పొద్దుల్లో కుంకాలు బొట్టెట్టి పోతుంటే కట్టెయ్యనా తాళిబొట్టు

నా మాటకీ యేరు తోడు.. ఏరెండినా ఊరు తోడు.. నీ తోడులో ఊపిరాడు

ChimataMusic.com
Patha Patala Parnasala

ఎల్లువొచ్చి గోదారమ్మో ఎల్లాకిల్లా పడ్డాదమ్మో

ఎన్నెలొచ్చి రెల్లుపూలే ఎండి గిన్నెలయ్యేనమ్మో

కొంగుదాటి అందాలన్నీ కోలాటాలే వేస్తుంటే

ఓలమ్మో.. రావమ్మో.. ఆగమంటే రేగేనమ్మో సోగ్గాడు.. ఆగడాల పిల్లోడైనా నీవోడు

ఆగడాల పిల్లోడా నా సోగ్గాడా.. మీగడంతా నీదేలేరా బుల్లోడా